క్లుప్తంగా

దరఖాస్తుల ఆహ్వానం

రాజాం సిటీ: స్థానిక ప్రభుత్వ ఐటీఐలో వివిధ ట్రేడుల్లో మిగులు సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపాల్ వి.భాస్కరరావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఫిట్టర్, ఎలక్ట్రీషియన్, డ్రాఫ్ట్స్‌మన్ సివిల్ వంటి కోర్సులతో పాటు కంప్యూటర్ ఆపరేటర్ అండ్ ప్రొగ్రామింగ్ అసిస్టెంట్, మెకానిక్ డీజిల్ వంటి ఏడాది కోర్సులలో చేరేందుకు అవకాశం ఉందన్నారు. ఆసక్తి ఉన్న వారు జూన్ 10వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దరఖాస్తు చేసుకున్న వారు దగ్గరలోని ప్రభుత్వ ఐటీఐలో 10వ తరగతి, స్టడీ సర్టిఫికెట్లతో పాటు ఆధార్‌కార్డు, పాస్‌పోర్టు సైజ్ ఫొటోలతో విజయనగరంలో జరగనున్న కౌన్సెలింగ్‌కు హాజరుకావాలని కోరారు. మరిన్ని వివరాలకు ఫోన్ నంబర్లు 9000096048, 8309438446, 9959502238ను సంప్రదించాలని కోరారు.

పరామర్శ



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న జెడ్పీ వైస్ చైర్మన్ జగన్‌మోహన్‌రావు

సంతకవిటి: మండలంలోని శ్రీహరినాయుడు పేటకు చెందిన రిటైర్డ్ వార్డెన్ కుప్పిలి చంద్రయ్య ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకున్న జెడ్పీ వైస్ చైర్మన్ సిరిపురపు జగన్‌మోహన్‌రావు ఆ గ్రామానికి శనివారం వెళ్లి, ఆయన కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. అనంతరం ఆయన మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు గండ్రేటి కేసరి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో పలువురి చేరిక

రేగిడి: మండలంలోని చిన్నకోడిశ గ్రామంలో టీడీపీకి చెందిన 20 కుటుంబాల వారు వైఎస్సార్ సీపీలో శనివారం చేరారు. వారందరికీ రేగిడి పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు నెల్లి పెంటన్నాయుడు, నెల్లి భుజంగరావు, నెల్లి సుగుణాకరరావులు పార్టీ కండువాలు వేసి, సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో గేదెల అప్పలనాయుడు, ఉదయాన సురేష్, ఉదయాన రాము, గేదెల సూరప్పలనాయుడు, గేదెల శంకరరావు, గేదెల సత్యం, గేదెల చిన్నంనాయుడు, గేదెల నర్సింహులు తదితర కుటుంబాల వారు ఉన్నారు. సీఎం జగనన్న సంక్షేమ పాలన నచ్చే తామంతా పార్టీలో చేరామని, రానున్న ఎన్నికల్లో మళ్లీ ఆయనను ముఖ్యమంత్రిని చేసేందుకు కృషి చేస్తామన్నారు.

వైఎస్సార్ సీపీకి పట్టం కట్టండి



రాజాం సిటీ: కొండంపేటలో ప్రచార రథంపై నుంచి ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని కోరుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి తలే రాజేష్



అలజంగిలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంబంగి

- ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్ సీపీ రాజాం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తలే రాజేష్

సంతకవిటి: రానున్న ఎన్నికల్లోనూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి, మళ్లీ వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికే పట్టం కట్టాలని వైఎస్సార్ సీపీ రాజాం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తలే రాజేష్ పిలుపునిచ్చారు. మండలంలోని మండాకురిటి, ఇజ్జిపేట గ్రామాల్లో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆయనకు ఆయా గ్రామాల ప్రజలు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ వెళ్లిన ఆయన ఈ ఐదేళ్లలో ప్రజలకు ప్రభుత్వం చేసిన మేలును వివరించారు. అన్నిప్రాంతాలు, అన్నివర్గాల ప్రజలు బాగుండాలన్న మంచి ఆలోచనతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన ఐదేళ్ల పాలన కొనసాగించారని, ఆయన హయాంలో అందరూ సంతోషంగా ఉన్నారన్నారు. ఈ నెల 13వ తేదీన జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యే, ఎంపీ ఓట్లు రెండూ ఫ్యాన్ గుర్తుకే వేసి, ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా బెల్లాన చంద్రశేఖర్‌ను గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఎస్.జగన్‌మోహన్‌రావు, సర్పంచ్ బత్తుల జ్యోతీశ్వరరావు పాల్గొన్నారు.

రేగిడి: ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని బాలకవివలసలో శనివారం పర్యటించిన వైఎస్సార్ సీపీ రాజాం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తలే రాజేష్..ఇంటింటికీ వెళ్లి, ఈ ఐదేళ్లలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు, అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు.

రాజాం సిటీ: స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని కొండంపేటలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన వైఎస్సార్ సీపీ రాజాం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తలే రాజేష్.. ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు, అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు.

బొబ్బిలి: ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని కోమటిపల్లి, మెట్టవలస, అలజంగి గ్రామాల్లో వైఎస్సార్ సీపీ బొబ్బిలి ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు ప్రభుత్వం చేసిన మంచిని వివరించి, ఫ్యాన్‌కు ఓటేయాలని కోరారు. జెడ్పీటీసీ ఎస్.శాంతకుమారి, నియోజకవర్గ జేసీఎస్ ఇన్‌చార్జి ఎస్.వేణుగోపాలనాయుడు పాల్గొన్నారు.

టీడీపీ హామీలు నమ్మి మోసపోవద్దు

- ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు, జెడ్పీటీసీ అప్పికొండ సరస్వతి



మాట్లాడుతున్న ఎంపీపీ లక్ష్మణరావు, జెడ్పీటీసీ సరస్వతి

రామభద్రపురం: ఎన్నికల వేళ టీడీపీ కూటమి ప్రకటించినవన్నీ మోసపూరిత హామీలేనని, వాటిని నమ్మి మోసపోవద్దని ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు, జెడ్పీటీసీ అప్పికొండ సరస్వతి అన్నారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో విలేకరులతో శనివారం మాట్లాడిన వారు.. గత ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీల్లో 99 శాతానికి పైగా హామీలు నెరవేర్చి, ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికే మళ్లీ పట్టం కట్టాలని కోరారు. అప్పటి టీడీపీ పాలనకు ఇప్పటి వైఎస్సార్ సీపీ పాలనకు ఉన్న స్పష్టమైన తేడాను గమనించాలన్నారు. ఓటమి భయంతోనే ప్రభుత్వంపై ప్రతిపక్షాలు, ఎల్లోమీడియా దుష్ప్రచారం చేస్తున్నాయన్నారు. ఎన్నికల తాయిలాలకు ఆశపడి, కూటమి నేతలకు ఓటు వేస్తే మన అభివృద్ధి, సంక్షేమం వినాశనానికి నాంది పలికినట్లేనన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజాసంక్షేమం కొనసాగాలంటే ఈ నెల 13వ తేదీన కూడా ఫ్యాన్ గుర్తుకే అందరూ ఓటు వేసి, వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో మండల జేసీఎస్ కన్వీనర్ చింతల సింహాచలంనాయుడు, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రాయులు, పార్టీ మండల ఉపాధ్యక్షుడు దర్రు పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

వైస్ ఎంపీపీ ప్రజాసేవ



తాగునీటి కుళాయిల ఏర్పాట్లు పరిశీలిస్తున్న వైస్ ఎంపీపీ ఉమామహేశ్వరరావు

వంగర: వైస్ ఎంపీపీ, మండల జేసీఎస్ కన్వీనర్ కిమిడి ఉమామహేశ్వరరావు తన స్వగ్రామమైన మండలంలోని తలగాంలో ఎస్సీ కాలనీకి తాగునీటి సదుపాయం కల్పించి, సేవాభావం చాటుకున్నారు. తన సొంత నిధులతో పైపులైన్ తవ్వకాలు చేపట్టి, 30 చోట్ల తాగునీటి కుళాయిలు ఏర్పాటు చేశారు. తమకు మంచినీటి సౌకర్యం కల్పించినందుకు గాను వైస్ ఎంపీపీకి కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపి, ఆనందం వ్యక్తం చేశారు.

• ఫ్యాన్ గుర్తుకే ఓటేయండి

ఎన్నికల ప్రచార పర్వం శనివారం సాయంత్రం ముగిసింది. ప్రచారంలో భాగంగా ఇంటింటికీ వెళ్లిన వైఎస్సార్ సీపీ నేతలు ఈ ఐదేళ్లలో ప్రజలకు ప్రభుత్వం చేసిన మంచిని వివరించారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ప్రతిఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటేసి, మళ్లీ వైఎస్సార్ సీపీనే గెలిపించాలని అభ్యర్థించారు. గ్రామగ్రామాన ఎన్నికల ప్రచారం చేపట్టిన పార్టీ శ్రేణులకు ప్రజల నుంచి ఆదరాభిమానాలు లభించడం విశేషం. – సాక్షి నెట్‌వర్క్.



రాజాం సిటీ: జై జగన్.. జై వైఎస్సార్ సీపీ నినాదాలు చేస్తున్న వైఎస్సార్ సీపీ మహిళా కార్యకర్తలు



వంగర: వంగరలో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తలే రాజేష్‌కు మద్దతుగా ప్రచారం చేస్తున్న డాక్టర్ రామ్మోహనరావు



వంగర: వంగరలో వైఎస్సార్ సీపీ శ్రేణుల ఎన్నికల ప్రచారం



వంగర: రుషింగిలో ఎంపీపీ సురేష్‌ముఖర్జీ ఎన్నికల ప్రచారం



రాజాం: సీఎస్ఆర్‌పురంలో ప్రచారం చేస్తున్న పార్టీ రాజాం కన్వీనర్ రాజగోపాలనాయుడు



తెర్లాం: కూనాయవలసలో ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని కోరుతున్న బొబ్బిలి ఏఎంసీ చైర్మన్ శ్రీనివాసరావు, తదితరులు



సంతకవిటి: శంఖరపేటలో ఈవీఎంలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయడాన్ని నేర్పిస్తున్న సర్పంచ్ దాలినాయుడు



రేగిడి: లక్ష్మీపురంలో ప్రచారంలో సర్పంచ్ వెంకటేశ్వరరావు



రాజాం సిటీ: అమ్మవారి కాలనీలో ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తలే రాజేష్ సతీమణి డాక్టర్ మాధవీలత



బాడంగి: భీమవరంలో ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ కార్యకర్తలు

పక్కాగా పోలింగ్ ఏర్పాట్లు

రాజాం: సార్వత్రిక ఎన్నికలు ఈ నెల 13వ తేదీన జరుగుతున్న నేపథ్యంలో పోలింగ్‌కు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పక్కాగా చేశామని రాజాం ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎల్.జోసెఫ్ తెలిపారు. ఇదే విషయమై స్థానిక రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో విలేకరులతో శనివారం మాట్లాడిన ఆయన.. ఈ ఎన్నికల్లో నియోజకవర్గం నుంచి 2,27,503 మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకుంటున్నారని, వీరిలో 1,14,494 మంది పురుష ఓటర్లు, 1,12,990 మంది మహిళా ఓటర్లు, 19 మంది ఇతరులు ఉన్నారన్నారు. నియోజకవర్గం వ్యాప్తంగా మొత్తం 284 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని, 344 మంది ఎన్నికల పీవోలు, 344 మంది ఏపీవోలతో పాటు 1321 మంది ఓపీవోలు ఈ ఎన్నికల విధులు నిర్వహిస్తున్నారన్నారు. ప్రతీ పోలింగ్ కేంద్రంలో పక్కా నిఘా ఉంటుందని, 30 రూట్‌ల ద్వారా 43 మంది మైక్రో అబ్జర్వర్లు పర్యవేక్షణ చేస్తారన్నారు. తొమ్మిది చెక్‌పోస్ట్ టీమ్‌లు, మరో తొమ్మిది ఫ్లెయింగ్ స్క్వాడ్ టీమ్‌లు నిత్యం పర్యవేక్షణ చేస్తాయన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద సీసీ కెమెరాల నిఘా ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటివరకు ఈ ఎన్నికల నిబంధనల ఉల్లంఘనలకు సంబంధించి, 21 కేసులు నమోదు చేశామన్నారు. నియోజకవర్గంలో పోలింగ్‌కు 680 ఈవీఎం సెట్‌లను సిద్ధం చేశామన్నారు.